ong-5_ong-5.qxd 1/24/2026 12:14 AM Page 1



## రైజ్‌లో శిక్షణతో భద్రత - సాంకేతికతతో పరివర్తనపై అవగాహన సదస్సు



**ఒంగోలు, ప్రభాతవార్త**

37వ జాతీయరోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా ఒంగోలు సమీపములోని రైజ్ కాలేజీలో రవాణాశాఖ, ఎన్ఎస్ఎస్ సంయుక్తముగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంత రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి జయ ప్రకాష్ (సహాయ మోటారు వాహనాల తనఖీ అధికారి) ముఖ్య వక్తగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రహ్ వీర్ - గుడ్ సమారిటన్ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే సహాయం చేసే వ్యక్తి సమాజానికి నిజమైన హీరో అని అన్నారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారిపై చట్టపరమైన ఇబ్బందులు ఉండవని, గుడ్ సమారిటన్ రక్షణ ఉందని ప్రజలు తెలుసుకోవాలని కోరారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ రోడ్ రవాణా సంస్థ నిర్వహిస్తున్న ఈలాంటి కార్యక్రమాలు నేటి యువతరానికి ముఖ్యంగా మహిళలకు ఎంతగాను ఉపయోగకరముగా ఉంటాయని, ఎన్నో ముఖ్యమైన విషయాలను విద్యార్థులు అడిగిన సందేహాలకు సమాధానాలు చెప్పిన జయ ప్రకాష్ కంభంపాటిని అభినందించారు. సందేశం మహిళల భద్రత - సమాజ భద్రత.హెల్మెట్ సీట్ బెల్ట్ - ప్రాణరక్షణ కవచం. రహ్ వీర్ - ప్రతి ఒక్కరూ హీరోనే." ఇలాంటి కార్యక్రమాలకు వేదికగా రైజ్ కళాశాలను ఎంచుకున్నందుకు కళాశాల చైర్మన్ ఇస్కాల రంగమన్నారు, రాగ చీఫ్ అడ్వైజర్ సిద్దా ప్రవల్లిక రవాణాశాఖ వారికీ అభినందనలు తెలియచేశారు.



## కొండపిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**కొండపి, ప్రభాతవార్త**



రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను కొండేపి మండల, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నివారించేందుకు ఐటి రంగాన్ని అభివృద్ధి పరిచే దిశలో కృషి చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో విద్యా రంగంలో కొత్త సంస్కరణలు ప్రవేశపెట్టి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు బస్టాండ్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీ కేకును కట్ చేసి లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు, టిడిపి పార్లమెంటు నాయకులు గొర్రె పాటి రామయ్య చౌదరి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వసంతరాయుడు మండల నాయకులు దామ మురళి నేతి రవి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో మెగా జాబు మేళాలో 53 మంది ఉద్యోగాలకు ఎంపిక

**సంతనూతలపాడు, జనవరి 23, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం ఏండ్లూర్ డొంక వద్దు గల జిల్లా మహిళా ప్రాంగణంలో జిల్లాస్థాయిలో శుక్రవారం నాడు జరిగిన మెగా జాబు మేళాలో 53 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 112 మంది ఈ మెగా జాబ్ మేళాకు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ మెగా జాబు మేళాను నిర్వహించారు. ఈ జాబు మేళా కు ప్రముఖ కంపెనీ ల అయిన ఎల్. అండ్. టి., ఎస్బిఐ క్రెడిట్ కార్డ్స్, మాస్టర్ మైండ్స్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్, మదర్ సన్స్ తదితర కంపెనీల ప్రతినిధులు విచ్చేశారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జె. రవితేజ యాదవ్ ఈ మెగా జాబు మేళాను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి రమాదేవి, జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ బి. శ్రీనివాస్, మహిళా ప్రాంగణం అకౌంటెంట్ శాంతి కుమారి, సీడా ప్ ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ అజయ్, యంగ్ ప్రొఫెషనల్ రమేష్, స్కిల్ అబ్ కోఆర్డినేటర్లు షేక్ బాషా, అనూష, అబ్దుల్ రెహ్మాన్ మహిళా ప్రాంగణ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ఘనంగా జన్మదిన వేడుకలు

**జె. పంగులూరు, జనవరి 23, ప్రభాతవార్త**



యువగలం పాదయాత్రతో యువతీ యువకులను, కార్యకర్తలను ప్రోత్సహిస్తూ అత్యధిక మెజార్టీతో టిడిపిని గెలిపించడంలో యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ ప్రముఖ పాత్ర వహించారని టిడిపి మండల అధ్యక్షులు రావు రమేష్ బాబు అన్నారు. మండలంలో రావు రమేష్ బాబు ఆధ్వర్యంలోనారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని మహిళ అధ్యక్షురాలు గుంటుపల్లి రాణి శుక్రవారం కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి సభ్యులు కరి. వెంకట సుబ్బారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవాలని వారికి కూడు, గుడ్డ, ఇల్లు నిర్మాణం చేపట్టాలని, అనేక సంస్కరణతో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి నిరుపేదల గుండెలలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. తాత, తండ్రి కన్నా ప్రజల ఆదరణతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని, రాబోయే రోజులలో వారి అడుగుజాడల్లో నడిచి ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని బాలిన రామ సుబ్బారావు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరానికి యువకులు నిస్వార్ధంగా 30, 40 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కుక్కపల్లి పద్మ ఏడుకొండలు, చింతల సహదేవుడు, గుర్రం శేఖర్, టిడిపి అధ్యక్షులు జి. ఆదిరెడ్డి, కోటపాడు మాజీ సర్పంచ్ తాటి చిన్న సుబ్బారావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అందిపల్లి యోహాను, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, గ్రామ అధ్యక్షులు మరియదాసు, కార్యదర్శి కుక్కపల్లి నరేష్, పూనాటి రామాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 39వ డివిజన్లో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన దినోత్సవ వేడుకలు

**సంతనూతలపాడు, జనవరి 23, ప్రభాతవార్త**



పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు నగర పాలక సంస్థ కు సంబంధించి పీ ర్లమాన్యం 39 వ డివిజన్ నందు శుక్రవారం నాడు మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట ఒంగోలు పాలకేంద్రం సమీపంలో గల అభయాంజనేయ స్వామి వారికి 39 వ డివిజన్ టిడిపి నాయకులు పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మహిళా నాయకులు ఆరికట్ల సుమతి, సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, 39 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు కొల్లా మహేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, సంతనూతలపాడు మండల టిఎన్టియుసి అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు ఎన్. మాధవి లత, టిడిపి నాయకులు ఎం. పురుషోత్తం, ఎం.వెంకట్రావు, రాంబాబు, సురేష్, కొండారెడ్డి, బొడ్డపాటి చంద్రశేఖర్, షేక్ అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

## మన డబ్బులు మన లెక్కలుపై ముగింపు శిక్షణా తరగతులు

**జె.పంగులూరు, జనవరి 23, ప్రభాతవార్త**



మన డబ్బులుమన లెక్కలు ద్వారా ప్రతి సభ్యురాలు పొదుపులోను పూర్తి వివరాలు తెలుసుకునేలా లోడు చేయడం ద్వారా త్వరితగతిన పూర్తి వివరాలు తెలుసుకుంటూ సాధ్యమవుతుందని ఏపీఎం సిహెచ్ కోటేశ్వర రావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా ఈనారి/ సిఆర్‌పి కార్యక్రమం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏ.పి.యం. సి.హెచ్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏ.పి.ఎం. సి.హెచ్. కోటేశ్వరరావు మాట్లాడుతూ మండలం లో ఎన్నిక కాబడిన 123 మంది ఈనారి లు, 66 మంది క్రాపులు అందరికి పొదుపు సంఘాల యొక్క లావాదేవీలు గురించి అవగాహన కల్పించడం జరిగినది. కార్యక్రమంలో సీ.సీ లు సాల్మన్, సురేష్, చంద్రశేఖర్, వివోయేలు, ఎం.ఎస్ అకౌంటెంట్ భాస్కరమ్మా, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## అధికారుల పనితీరుపై విమర్శల వెల్లువ

**ఉలవపాడు, జనవరి 23,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన ఉలవపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఎంపీపీ వాయల మస్తానమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అధికారుల పనితీరుపై సభ్యులు విమర్శలు వెల్లువెత్తాయి. తొలిత వ్యవసాయ శాఖ అధికారుల పనితీరుతో ప్రారంభమైన సమావేశంలో ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలను, ప్రజా ప్రతినిధులను, ఉన్నతాధికారులను సమన్వయం చేసుకొని పోవడంలో అధికారులు ఒంటెద్దు పోకడ ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ పశుసంవర్ధక శాఖ అంగన్వాడి తదితర శాఖల పనితీరుపై పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు .పనితీరు మార్చుకోవాలని అలా లేని పక్షంలో సమావేశం ద్వారా అధికారుల పై నేరుగా కలెక్టర్‌కు సిఫారసు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బొల్లినేని సురేష్, ప్రజాప్రతినిధులు మరియు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంత మోసం.. ఎంత దగా

- జగన్‌ని జాతి క్షమించదు
- నేడు శంకుస్థాపన చేయబోతున్న పనులకు పూర్తయిందని ప్రారంభోత్సవాలు చేయడం ఎంత విడ్డూరం..?
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు







**పెద్దదోర్నాల, జనవరి 23, ప్రభాతవార్త**

వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి జగన్ చేసిన మోసాన్ని దగాన్ని రాష్ట్ర ప్రజలు ఎన్నటికి మరువలేరని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. పెద్ద దోర్నాల మండలం కొత్తూరు వద్ద జరుగుతున్న వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ ఆధునికరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్‌కు చంద్రబాబు భూమి పూజ చేయబోతుంటే, నాడు పూర్తయినట్లుగా జగన్ జాతికి అంకితం చేయటం ఎంత విడ్డూరమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనుల ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వారం రోజులలో సీఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష జరుపుతారని చెప్పారు. 456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యే లోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. 5 ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2 లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్ మాత్రమే చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేసినట్లు చెప్పారు. డిసెంబర్‌లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని ప్రగతిని వివరించారు. వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, మేం 50 రోజుల్లోనే చేసి చూపించాం. ఈ వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టీబీఎం మెషిన్ తొలగింపు పనులు మొదలు పెడతామన్నారు. ఫీడర్ కెనాల్‌లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి. గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యం ధోరణికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం 456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలు పెట్టి, జూన్ నాటికి పూర్తి చేయబోతున్నట్లు మంత్రి చెప్పారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం అన్నారు. చుక్క నీరు ఇవ్వకుండా, జాతికి అంకితం చేస్తాం అన్నారు. చుక్క నీరు ఇవ్వకుండా జాతికి అంకితం అంటూ, ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశాడని రామానాయుడు విమర్శించారు. మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు, మార్కాపురం జాయింట్ కలెక్టర్లు, ప్రాజెక్టు ఎస్ఈ అబుతలేం, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి :కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించడం ద్వారా వాటిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో రహదారి భద్రత జిల్లా కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, వాటికి దారి తీసిన పరిస్థితులు, నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 22 ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రహదారి భద్రతకు సంబంధించిన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసి ఈ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నెల రోజుల పాటు ప్రత్యేక విజిలెన్స్ ఉండాలన్నారు. స్పీడ్ గన్స్ ద్వారా వాహనాల వేగాన్ని గమనించి, పరిమితికి మించిన స్పీడ్‌తో వెళ్తున్న వాహనాలపై జరిమాన విధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకాశం జిల్లాలో రోడ్డు భద్రతకు అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు అవసరమైన సత్వర వైద్య సహాయంతో పాటు వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ఐరాడ్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారుల్లో బ్లాక్ స్పాట్స్‌పై దృష్టి సారించాలన్నారు. జాతీయ రహదారుల్లోకి సర్వీస్ రోడ్లు కలుస్తున్న చోట ప్రమాదాల నివారణకు మిర్రర్లు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాహనాలను జాతీయ రహదారులపైనే నిలపకుండా చూసేందుకు ఆయా మార్గాలలో ప్రభుత్వం కల్పించిన వాహనాల నిలుపుదల ప్రదేశాలు, ఇతర సౌకర్యాల గురించి టోల్‌గేట్‌ల వద్ద వాహనదారులకు మైకుల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురష్కరించుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తామంటూ ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో డీటీసీ సుశీల, మార్కాపురం ఆర్డీవో శ్రీచందన, రోడ్లు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవి నాయక్, డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డీసీహెచ్ఎస్ శ్రీనివాస నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

**చీమకుర్తి, జనవరి 23, ప్రభాతవార్త**



తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా చీమకుర్తి పట్టణ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ పలు సేవా కార్యక్రమాలను నిర్వహించింది. కార్యాలయం నందు పార్టీ కార్యకర్తల సమావేశం, కేక్ కటింగ్ చేశారు. గవర్నమెంటు హాస్పిటల్ నందు పేషెంట్స్ కి బ్రెడ్,పండ్ల పంపిణీ, ఎస్ కే ఆర్ బధిరుల పాఠశాల నందు కేక్ కటింగ్, విద్యార్థులకి భోజనం ఏర్పాటు చేశారు. అన్నా క్యాంటిన్ నందు పేదలకు ఉచితంగా భోజనం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య, క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ల గంగాధర్, రావిపాటి రాంబాబు,రామినేని యోగయ్య, రావిపాటి శ్రీను,గొల్లపూడి కోటేశ్వరావు, షేక్ జానీ, ములే పాపిరెడ్డి, అవనిగడ్డ శేషారావు,దాసరి సురేష్, మద్ది వెంకట్రావు,ధనేకుల నాగయ్య, చలువాది జగదీష్, కోదూరి శ్రీను, కంకణంపాటి బుజ్జి, యడ్లపల్లి సురేష్,మలినేని అశోక్, నర్రా నాగరాజు,గుడిపూడి అనిల్, గంగుల శివ పార్వతి, కర్ల ప్రసాద్, మోమిన్, రఫి, బాజీవలి,జాకీర్, దుడ్డు రంగనాయకులు, రావిపాటి మోహన్, మందాటి చిరంజీవి, కాట్రగడ్డ కొండలు, పరాల బాల, రామడుగు ప్రసాద్, మద్దులూరి సుబ్రహ్మణ్యం, ఏహోషువా, యోహాను, పాగాల శ్రీను, మాఘం శ్రీను, నలబోతు శ్రీను, బాలు, అహరోన్, గోరంట్ల బ్రహ్మయ్య,బాశమ్ చౌదరి, జాగర్లమూడి సుబ్బు, ఏల్చూరి వేణు, పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జి, యూనిట్ ఇంచార్జి లు, బూత్ ఇంచార్జి లు, వార్డ్ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.



## గాడిపర్తి వారి పాలెం గ్రామం అంబేద్కర్ కాలనీలో..

**చీమకుర్తి, జనవరి 23, ప్రభాతవార్త**



రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని గాడిపర్తి వారి పాలెం గ్రామం పరిధిలో ని రంగసాయి పురం (అంబేద్కర్ నగర్) కేక్ కటింగ్ మరియు మిఠాయిలు పంచినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు గమిని ప్రసాద్, గాడిపర్తి హనుమంతు రావు, రంపతోటి శివాజీ, పంబ రాజేష్, రంపతోటి గోపీచంద్, గోశాల రంజిత్ కుమార్, గోశాల అనిల్ బాబు, పంబ శ్రీను,యూత్ కుర్రోళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధి కృషి చేస్తా: చైర్మన్ ముప్పవరపు సుచిత్ర







**నాగులుప్పలపాడు, జనవరి 23, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా గ్రంథాలయ చైర్పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ముప్పవరపు సుచిత్ర కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు దోలా బాల వీరాంజనేయులు తో పాటు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఉగ్ర నరసింహ రెడ్డి సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ తో పాటు జిల్లాలోని తెలుగుదేశం ఎమ్మెల్యేలు కార్యకర్తలు నాయకులు పండగ వాతావరణం లో ప్రమాణస్వీకారం మహోత్సవానికి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణం శ్రీకారం మహోత్సవ కార్యక్రమంలో ముప్పవరపు సుచిత్ర మాట్లాడుతూ గ్రంథాలయాలు సామాజిక దేవాలయాల లాంటివని మంచి పుస్తకం మంచి నాయకుడిని మంచి విద్యార్థిని తయారు చేస్తుందన్నారు జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు ప్రోత్సహించి తోడ్పాటు అందించాలన్నారు

**హత్యా రాజకీయ నేతలను రాజకీయంగా వెలివేయాలి**

ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య అతి దారుణంగా గావింపబడ్డారు హత్య రాజకీయం చేసే నేతలను సామాజికంగా కాకపోయినా రాజకీయంగా ఈ వేలు వేయాల్సిన అవసరం ఉందని ప్రకాశం జిల్లా గ్రంథాలయ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర రాజకీయ నేతలు పిలుపునిచ్చారు ప్రకాశం జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా తను నియమించినందుకు కృషి చేసిన విజయ్ కుమార్ గారికి దామచర్ల జనార్దన్ గారికి అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు యువ నాయకులు లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

**గ్రంథాలయాలకు నిధులు అందించండి**

గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలు వివిధ శాఖలు గ్రంథాలయ వసూలు చేసి నిధులను గ్రంథాలయాలకు అందించి గ్రామీణ ప్రాంతాల గ్రంథాలతోపాటు జిల్లా గ్రంథాలయాల్లో పాటు విద్యార్థులకు విలువైన పుస్తకాల అందించే విధంగా అలాగే నూతన గ్రంథాలయ భవనాలకు తోడ్పాటు అందించాలని రాష్ట్ర మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయులు కోరారు

**సహకరిస్తాం రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయులు**

ప్రకాశం జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన సుచిత్ర గారికి అన్ని విధాల జిల్లా నేతలతో పాటు రాష్ట్ర నేతలు సహకరించి గ్రంథాలయాల అభివృద్ధికి నిధులు అందించి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉగ్ర నరసింహారెడ్డి గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి దామచర్ల సత్య రియాజ్ ఎలక్షన్ బాబు వివిధ శాఖల అధికారులు తెలుగుదేశం అభిమానులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు

**భారీ ర్యాలీ**

ప్రకాశం జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ముప్పవరపు సుచిత్ర ప్రమాణస్వీకారం మహోత్సవానికి నాగులుప్పలపాడు మండలం నుండి తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు వీరయ్య చౌదరి అభిమానులు భారీ ర్యాలీతో ఒంగోలులో జరుగుతున్న తాత కళ్యాణ మండపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

## పొదుపు మహిళలు పారిశ్రామిక వేత్తలుగా మారాలి - ఏపీఎం రాజారావు




**బల్లికురవ, జనవరి 23, ప్రభాతవార్త**

భారత దేశ ఆర్థిక వ్యవస్థలో మహిళా పారిశ్రామిక ప్రగతి ప్రత్యేక భూమిక పోషించనుందని ఏపీఎం రాజారావు అన్నారు. శుక్రవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో పొదుపు మహిళల శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు.పొదుపు సంఘాల మహిళలు స్వయం ఉపాధి ద్వారా అత్యున్నత పారిశ్రామికవేత్తలుగా మారాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మహాకూటమి ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అందజేస్తుందన్నారు. మహిళా సంఘాలలోని వ్యాపారాల ద్వారా రాష్ట్రంలో లక్షలాది మందికి ఉపాధి మార్గాలు మెరుగుపడుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న పథకాలను సద్వినియోగం, ప్రతి సభ్యురాలు ఏదో ఒక జీవనోపాధి ఏర్పాటు చేసుకొని ఆదాయం మెరుగుపడేలా చూడాలని, తద్వారా వ్యాపారాలను వృద్ధి చేసుకుంటూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. మునగ తోటలు పెంపకం, కోరమేను పిల్లల పెంపకం, షెడ్ నెట్స్, వ్యవసాయ పరికరాలు, కోళ్ల పెంపకంలాంటి చిన్న పరిశ్రమల ఏర్పాటుకు పొదుపు సంఘాలకు నూరుశాతం అవకాశాలు ఉన్నాయన్నారు. స్త్రీ పురుషులు మధ్య ఎటువంటి బేధం లేకుండా సమానంగా చూడాలని, మహిళల్లో రక్తహీనత లేకుండా పోషక ఆహారం తీసుకోవాలని వివరించారు. మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా పొదుపు సంఘాల సొమ్ములో పారదర్శకత ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు పేరయ్య, ప్రమీల, డేవిడ్, ఫార్మర్ మిత్ర అంజయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే.రమాదేవి, నాగమల్లేశ్వరి, అంకిత, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించండి

### - తహసీల్దార్ రవి నాయక్



**బల్లికురవ, జనవరి 23, ప్రభాతవార్త**

ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు హక్కు బాధ్యతను యువత గుర్తించటం ద్వారా, దేశ భవితను నిర్ణయించే హక్కును, తమ ఓటు ద్వారా పొందవచ్చని తహసీల్దార్ రవి నాయక్ అన్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం 25న జరగనుండగా, అదే రోజు ఆదివారం కావడంతో శుక్రవారం ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాలలోనూ, ఉన్నత పాఠశాలలోనూ విద్యార్థుల చేత ఓటర్ల దినోత్సవం ప్రతిష్ఠ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి తహసీల్దార్ రవి నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో జనవరి 25కు ఒక ప్రత్యేకత ఉందని ఈ రోజున దేశ వ్యాప్తంగా ఓటర్ల దినోత్సవం జరుపుకోవడంతో పాటు దేశంలో 1950 జనవరి 25న ఎన్నికల కమీషన్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రత్యేకత అన్నారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు తమను పరిపాలించే వారిని ఎన్నుకునే బాధ్యత తమకు ఉందనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఓటు అనే శక్తితోనే ప్రజాస్వామ్య బద్ధమైన పరిపాలన కోసం ప్రజా ఆమోదయోగ్యమైన, ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు ఓటర్ల సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రావు, ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## పొగాకు బ్యారెన్ ఆహుతి



**వలేటివారిపాలెం, జనవరి 23, ప్రభాతవార్త**

మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఆవుల నరేష్‌కు చెందిన ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో శుక్రవారం పొగాకు బ్యారెన్ దగ్ధమైంది. క్యూరింగ్ జరుగుతున్న సమయంలో పొగాకు కర్ర జారి మొద్దు గొట్టంపై పడిన వెంటనే మంటలు వ్యాపించాయి. ఈ సంఘటనలో ఆస్తి నష్టం దాదాపు రూ.5లక్షల మేర జరిగిందని ప్రజలు తెలిపారు. స్థానికులు సమాచారాన్ని అగ్ని మాపక శాఖ కేంద్ర కార్యాలయంకు తెలియజేశారు. సమాచారం అందిన వెంటనే అగ్ని మాపక సిబ్బంది హుటాహుటీన సంఘటన స్థలానికి తీసుకెళ్లి మంటలను ఆర్పివేశారు.

## ఘనంగా ఆజాద్ హింద్ నేత జయంతి



**వేటపాలెం, జనవరి 23, ప్రభాతవార్త**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ముందుగా సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలతో అంజలి ఘటించారు.ఈ సందర్భంగా క్రియేటివిటి అండ్ ఇన్నోవేషన్ క్లబ్ వ్యవస్థాపకులు, సీనియర్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు యు.వేణుగోపాల్ మాట్లాడుతూ ఇండియన్ సివిల్ సర్వీస్ పరీక్షలో నాల్గవ ర్యాంకు సాధించినప్పటికీ, జలియన్ వాలాబాగ్ మారణకాండకు నిరసనగా, సివిల్ సర్వెంట్ పదవికి రాజీనామా చేసి, భారత స్వాతంత్రోద్యమంలో ప్రవేశించి, ఇండియన్ నేషనల్ ఆర్మీకి నాయకత్వం వహించి, తాత్కాలిక ఆజాద్ హింద్ ప్రభుత్వం ఏర్పాటు చేసి, భారత స్వాతంత్ర్యాన్ని ప్రకటించారని విద్యార్థులకు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కొరకు బోస్ చూపిన ధైర్య సాహసాలు, త్యాగాలు నేటి యువతకు ఆదర్శమని, నేతాజీ జయంతిని పరాక్రమ దివస్‌గా ప్రకటించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి క్రియేటివిటి అండ్ ఇన్నో వేషన్ క్లబ్ తరుపున బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సరోజిని, స్టాఫ్ సెక్రటరీ సోమశేఖర్, సుబ్బారావు, సుజాత, జయంతి, అంజమ్మ, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులను 100 శాతం వసూళ్లు చేయాలి

### - ఎంపీడీవో వై.శంకరరావు



**వలేటివారిపాలెం, జనవరి 23, ప్రభాతవార్త**

మండలంలోని కలవల్ల, కొండ సముద్రం సచివాలయంను ఎంపీడీవో వై.శంకరరావు శుక్రవారం తనిఖీ చేశారు. సచివాలయం పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఇంటి పన్ను వసూళ్లు, యుఎఫ్ఎస్ సర్వే, సిటిజన్ ఈకేవైసీ తదితర సర్వేలను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటి పన్ను చాలా వెనుక బడి ఉందని, పబ్లిక్ అందుబాటులో ఉన్న సమయంలో ఇళ్ల వద్దకు వెళ్లి వసూళ్లు చేయాలని సిబ్బందికి ఆదేశాలను జారీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



**నాగులుప్పలపాడు, జనవరి 23, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ, సాంకేతిక, మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు మండలంలోని ఉప్పుగుండూరులో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కనగాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నారా లోకేష్ మంత్రిగా సుపరిపాలన అందిస్తున్నారని పార్టీ అధ్యక్షుడు కనగాల శ్రీనివాసరావు తెలియజేశారు. విద్యాశాఖలో సంస్కరణలను తీసుకురావడంతో ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులందరికి నాణ్యమైన విద్య అందడంతో పాటుగా మార్కులలో ఘననీయమైన ఫలితాలను వస్తున్నాయని ప్రభుత్వ పాలనలో నారా లోకేష్ మార్క్ పాలన కొనసాగుతుందన్నారు. మంచి సుపరిపాలన భవిష్యత్తులో కూడా రాష్ట్ర ప్రజలకు అందించాలని నిండు నూరేళ్ల సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని టీడీపీ కుటుంబ సభ్యులు అందరం కోరుకుంటున్నామని ఆయన తెలియజేశారు. తొలుత బస్టాండ్ సెంటర్‌లోని నందమూరి తారక రామారావు విగ్రహం ఎదురుగా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోంద్రు ఆశీర్వాదం, సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి పిన్నిక శ్రీకాంత్, మండల బీసీ సెల్ అధ్యక్షులు కూతంబాకం సెల్వం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పొట్లూరి నాగమల్లేశ్వరరావు, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొండా శ్రీనివాసరావు, సొసైటీ డైరక్టర్ మసిముక్కు భాస్కరరావు, గ్రామ టీడీపీ పార్టీ నాయకులు మిండాల శ్రీనివాసరావు, నల్లూరి భాస్కరరావు, కొప్పర్తి నాగయ్య, బెల్లం శ్రీనివాసరావు, కొంజేటి జలంధర్, సింగరయ్య, ఉప్పుగుండూరు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఈ - నారీ, సీఆర్పీలకు శిక్షణ కార్యక్రమం



**నాగులుప్పలపాడు, జనవరి 23, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు డీఆర్‌డీఏ వెలుగు మండల సమాఖ్య కార్యాలయం నందు ఈ-నారీ, సీఆర్పీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఏపీఎం బి.నరేంద్ర కుమార్ శిక్షణ ఇచ్చారు. సహాయక సంఘాలలో ఉన్న సభ్యులు తీసుకున్న అప్పులు సక్రమంగా తిరిగి చెల్లించిన అంశాలు గురించి ఒక్కో ఈ-నారీ తమకు కేటాయించిన 10 గ్రూపులకు మన డబ్బులు - మన లెక్కలు యాప్ గురించి సభ్యులు అందరి దగ్గరికి వెళ్లి వారికి తెలియజేసి అవగాహన కల్పిస్తారని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలు వారికి వివరించి ప్రభుత్వం కల్పించే రాయితీలు తెలియజేస్తారు. అదే విధంగా వ్యాపారవేత్తలను గుర్తించి ఔత్సాహిక వ్యాపారవేత్తలను గుర్తించి వారిని వ్యాపారాలు ఏర్పాటు చేసే దిశగా పని చేస్తారు. సూక్ష్మ రుణ ప్రణాళిక తయారు చేసే ప్రక్రియలో పాల్గొంటారు. ప్రతి నెల అనుబంధం-2 రాసి వీఓఏల మొబైల్ బుక్ కీపింగ్ చేసేందుకు ఫార్మాట్‌ను అందజేస్తారు. తద్వారా సభ్యులు మధ్య పాదర్శకంగా ఉండేందుకు దోహదపడతాయని ఏపీఎం తెలియజేశారు. ఈ శిక్షణలో ఈ నారీలు, సీఆర్పీలు, సీసీలు రామకృష్ణ, రమణమ్మ, అరుణ, కవిత, మేరీ, అకౌంటెంట్ కోటేశ్వరి, వీఓఏలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



**యర్రగొండపాలెం, జనవరి 23, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది వారి నేతృత్వంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ బాధ్యులు ఎరిక్షన్‌బాబుతో పాటు మంత్రి నిమ్మల రామానాయుడు వస్తున్నారని ప్రచారం జరిగింది. కానీ మంత్రి దోర్నాల పర్యటన ముగించుకుని రాజధానికి తరలివెళ్లిన విషయం తెలిసిందే. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎరిక్షన్‌బాబు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన రక్తదాన శిబిరంలో పార్టీ నాయకులు పాల్గొని తన అభిమాన నాయకుని పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేశారు. మొత్తంగా దాదాపు 70 మంది వరకు రక్తదానంలో పాల్గొన్నట్లు ముస్లిం యూత్ సొసైటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు మల్లిఖార్జున, కాపు నాయకులు తోటా మహేష్ నాయుడు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్తమాసు సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మైనార్టీ విభాగం నాయకులు షేక్ ఇస్మాయిల్, మాగులూరి వెంకటేశ్వర్లు, కేశినేనిపల్లి మల్లిఖార్జున, పేరం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మన్నే రవీంద్ర ఉదయ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**యర్రగొండపాలెం, జనవరి 23, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు యర్రగొండపాలెం పట్టణంలోని మన్నే రవీంద్ర మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలో మన్నే రవీంద్ర వర్గం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. డాక్టర్ మన్నే రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ లోకేష్‌బాబు కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి యువగళంతో పాదయాత్ర మొదలు పెట్టి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. నాడు ఆయన సాగించిన అలుపెరగని పోరాటమే నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి బలమైన పునాది వేసిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర మంత్రిగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తీసుకువస్తూ, ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టేందుకు ఆయన చేస్తున్న కృషి అమోఘమని డాక్టర్ మన్నే రవీంద్ర పేర్కొన్నారు. అటు విద్యా రంగంలో సంస్కరణలు, ఇటు యువతకు ఉపాధి కల్పనలో లోకేష్ విజన్ రాష్ట్ర ప్రగతికి పురోగతి అని ప్రశంసించారు. ఆయన ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. పుట్టిన రోజు వేడుకల కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు, యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు షేక్ జిలాని, టీడీపీ రైతు విభాగం నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యత గల చదువు బంగారు భవిష్యత్తుకు బాటలు





**పుల్లలచెరువు, జనవరి 23, ప్రభాతవార్త**

బాధ్యత గల చదువుతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు అని విద్యార్థి దశ నుంచే తమ లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని ఎంపీడీవో మండాది మరియదాసు అన్నారు. మండల కేంద్రమైన పుల్లలచెరువులోని శుక్రవారం ఆయన బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ తరువాత విద్యార్థుల స్టాప్ వివరాలను, పలు రికార్డులను, వంటగది, మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థుల 100 రోజుల యాక్షన్ ప్రణాళికలో భాగంగా అవగాహన కల్పించారు. అదే విధంగా చదువు పట్ల విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు అందరూ ప్రభుత్వం కల్పిస్తున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్‌స్టడీ అవర్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థులు మంచి నడవడికతో చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి భాగా బాధ్యతతో పరీక్షలు రాసి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆయన తెలిపారు. ప్రతి రోజు మెనూ ప్రకారం అల్పాహారం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన వేడి భోజనం అందించాలని ఆయన హాస్టల్ సిబ్బందికి సూచించారు. అనంతరం భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు.

## 25న ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగపరుచుకోండి



**పుల్లలచెరువు, జనవరి 23, ప్రభాతవార్త**

పుల్లలచెరువు మండల గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో వినుకొండ పట్టణానికి చెందిన సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును ఆదివారం నిర్వహించనున్నట్లు హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. పుల్లలచెరువు మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న సాధన హైస్కూల్ ప్రాంగణంలో ఈనెల 25న ఆదివారం ఈ వైద్య శిబిరం జరగనుంది. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు డాక్టర్ అన్నా మణికంత సురేష్, డాక్టర్ అన్నా మృదుల తేజస్వి పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులో కిడ్నీ వ్యాధులు, మెటర్నిటీ సేవలు, లాప్రోస్కోపి శస్త్ర చికిత్సలు, సంతాన సమస్యలపై చికిత్సలు, జనరల్ సర్జరీ వంటి సూపర్ స్పెషాలిటీ విభాగాలకు సంబంధించిన నిపుణుల వైద్య సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అవసరమైన వారికి ప్రాథమిక పరీక్షలతో పాటు వ్యాధులపై అవగాహన కల్పించి, తదుపరి చికిత్సలపై సమగ్ర సూచనలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు వెళ్లి అధిక ఖర్చులు భరించాల్సిన పరిస్థితి ఉందని, అలాంటి ఇబ్బందులను తగ్గించేందుకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్యులు డాక్టర్ అన్నా మణికంత సురేష్, డాక్టర్ అన్నా మృదుల తేజస్వి తెలిపారు. కారంపూడి రోడ్డు, కరెంట్ ఆఫీసు సమీపంలో వినుకొండలో ప్రజలకు నితరం నాణ్యమైన వైద్య సేవలు అందిస్తోందని వారు తెలిపారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణగా దిశగా చేపట్టిన ఈ ఉచిత సురేషన సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు పుల్లలచెరువు మండల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా నిలవనుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలించిన గాయం తిరుపతిరెడ్డి





**హనుమంతునిపాడు, జనవరి 23, ప్రభాతవార్త**

మండలంలోని హాజీపురం గ్రామం ఎస్సీ కాలనీ నందు శుక్రవారం ఎలిమెంటరీ పాఠశాలను టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి సందర్శించి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం చేసిన వంటలు రుచికరంగా ఉన్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగున్నాయని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం నిర్వహించిన వన సంరక్షణ చైర్మన్ ఎన్నికల్లో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉస్తేల బెంజిమెన్, వైస్ చైర్మన్ సిద్దిల మరియమ్మ, హాజీపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఫారెస్ట్ డిపార్టుమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న కావేరి రసూల్




**పామూరు, జనవరి 23, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఒంగోలు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎన్టీఆర్ ట్రస్టు వారి సహకారంతో శుక్రవారం అమరావతి గ్రౌండ్స్ నందు నిర్వహించిన బ్లడ్‌డొనేషన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల ముస్లిం మైనార్టీ నాయకులు కావేరి రసూల్ మాట్లాడుతూ రక్తదానం చేయటం వలన గుండె ఆరోగ్యం మెరుగు పడుతుందని,రక్తం గడ్డకట్టడం లాంటి సమస్యలు తగ్గుతాయని రక్తదానం అంటే ప్రాణదానమని రక్తదానం చేయటం వల్ల ఎన్నో ప్రాణాలు కాపాడిన వాళ్ళమవుతాయని అన్నారు. యువత క్తదానం చేయడానికి ముందు ఉండాలని అన్నారు.

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా



**తాళ్లూరు, జనవరి 23,ప్రభాతవార్త**

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని దర్శి నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ అన్నారు.మండలంలోని కొర్రపాటి వారి పాలెం గ్రామానికి చెందిన కొర్ర పాటి లక్ష్మీనారాయణకి వైద్య చికిత్స నిమిత్తం దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి రూ. 4.12 లక్షల సీఎంఆర్ ఎఫ్ నిధులు మంజూరు చేయించారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతుండటంతో సదరు విషయాన్ని టీడీపీ నాయకులు గొట్టిపాటి లక్ష్మికి అయన ఆనారోగ్య సమస్యను తెలిపటంతో ఆమె స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారు. దీంతో ఆయనకు రూ. 4.12 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయినది. బాధితుని భార్య రమణమ్మకు శుక్రవారం దర్శి లోని పార్టీ కార్యాలయంలో రిలీఫ్ ఫండ్ చెక్కును లలిత్ సాగర్ అందించారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, వైస్ ఎంపీపీ ఐ. వెంకటేశ్వర రెడ్డి,సర్పంచ్ కొర్రపాటి రామయ్య, శ్రీదేవి,నాయకులు వల్లభనేని సుబ్బయ్య, రాచకొండ వెంకట్రావు, సోము శ్రీనివాస్ రెడ్డి, పోలంరెడ్డి రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి ప్రదాత లోకేష్



**తాళ్లూరు,జనవరి 23,ప్రభాతవార్త**

జనవరి 23 రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి,రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి,తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబులు పేర్కొన్నారు. శుక్రవారం తాళ్లూరు లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద రాష్ట్ర మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలను రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికోసం నిరంతరం శ్రమిస్తున్నాడన్నారు. విద్యారంగంలో నూతన సంస్కరణలు సమూల మార్పులు తీసుకొచ్చిన ఘనత మంత్రి లోకేష్ దేనన్నారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐ వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ చైర్ పర్సన్‌లు గొంది రమణారెడ్డి (సమర), వల్లభనేని సుబ్బయ్య నాయకులు ఐ.శ్రీనివాసురెడ్డి,కైపు రామకోటిరెడ్డి,రాచకొండ వెంకట్రావు,వెలుగు సుబ్బారావు, పిన్నిక రమేష్,పుట్టా నరసింహారావు,కైపు నాగార్జున రెడ్డి,గంగిరెడ్డి కృష్ణారెడ్డి,యాతం చవిటీ రెడ్డి,యాతం శ్రీనివాస్ రెడ్డి, శివ నాగిరెడ్డి,బొద్దు హనుమారెడ్డి, కళ్యాణ్ చక్రవర్తి, చాట్ల దాని,విద్యా సాగర్, సీహెచ్ వీర నాగిరెడ్డి,పెరిరెడ్డి,కాశీంసైదా,వేడి కోల సుధాకర్ రెడ్డి,కోనేటి వెంకట్రావు,ఎం. సుజాత,మాలిక్,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలోనే గ్రామాల సంక్షేమాభివృద్ధి సాధ్యం

### - మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

### - సింగరాయకొండలో రూ.కోటి అభివృద్ధి పనులకు శ్రీకారం





**సింగరాయకొండ, జనవరి 23,ప్రభాతవార్త**

గ్రామాల్లో సంక్షేమాభివృద్ధి కూటమి ప్రభుత్వ పాలనలోనే శరవేగంగా అమలవుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కందుకూరు రోడ్డు సమీపంలో ఒక కోటి విలువైన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని, రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కలిసి ప్రారంభించారు. అదేవిధంగా మరో రూ.30 లక్షల విలువైన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే సింగరాయకొండలో రూ.13 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, బీచ్ అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.జగన్ పాదయాత్రలతో ప్రజలను మభ్యపెట్టడం సాధ్యం కాదని, తలకిందులుగా తపస్సు చేసినా ప్రజలు నమ్మరని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రజలు కూటమి సుస్థిర పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ప్రతి కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి డోలా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీలక్ష్మి,ఏ. ఎమ్.సి చైర్మన్ కర్ణా కోటిరెడ్డి తిరుపతమ్మ,ఏపీ జి.బి డైరెక్టర్ వేల్పుల సింగయ్య, నాయకులు సందని,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ లక్ష్మీనరసింహం మృతి



**కందుకూరు జనవరి 23, ప్రభాతవార్త**

వలేటివారిపాలెం మాజీ ఎంపీపీ ఉన్నం లక్ష్మీనరసింహం శుక్రవారం మృతిచెందారు.ఒంగోలు సంఘమిత్ర వైద్యశాలలో చికిత్సపొందుతూ మృతిచెందడంతో ఆయన పార్థిక దేహాన్ని స్వగ్రామమైన పోకూరుకి తరలించారు. ఈయన మృతితోపోకూరుగ్రామంలో విషాదం నెలకొంది. ఈయన పోకూరుగ్రామ సర్పంచ్‌గా, వలేటివారిపాలెం ఎంపీపీగా,ప్రకాశం జిల్లా సహకారబ్యాంకు వైస్‌చైర్మన్‌గా పనిచేశారు. ముక్కుసూటివ్యక్తిగా, నిస్వార్థజీవిగా,మాటమీదనిలబడేవ్యక్తిగాఈయనకు మండలంలో గుర్తింపు ఉంది.తొలి నుంచికాంగ్రెస్‌వాదిగా, ఆతరువాత వైసీపీనేతగా పనిచేశారు.మాజీ మంత్రి ఎం.మహీధర్‌రెడ్డికి ముఖ్యఅనుచరుడుగా వ్యవహరించారు.కందుకూరు నియోజకవర్గరాజకీయాలలో ఈయన ప్రత్యేకతను సంతరించుకున్నారు.చుండి మోడల్‌స్కూలు,పోలినేనిపాలెం కస్తూరిబా విద్యాలయం, పోకూరు విద్యుత్ సబ్ స్టేషన్‌ల ఏర్పాటులో ఈయన కృషి ప్రశంసనీయము.ఈయన పెద్దకుమారుడు ఉన్నం వీరాస్వామి తెలుగుదేశం నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడుగా,చిన్నకుమారుడు శరత్‌కుమార్ వ్యాపారరంగంలోనూ స్థిరపడిఉన్నారు. ఈయన మృతిపట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ మంత్రి మహీధర్‌రెడ్డి ఈయన మృతి తీరనిలోటని వ్యాఖ్యానించారు.ప్రజల సందర్శనార్థం ఆయన పార్థివదేహాన్ని పోకూరులోని ఆయన స్వగృహంనందు అందుబాటులో ఉంచుతున్నట్లు కుమారుడు శరత్ తెలిపారు. శనివారం మద్యాహ్నం నుంచి అంత్యక్రియలు నిర్వహించనున్నట్ల ఆయన తెలిపారు.

# కందుకూరు ఏపీపీగా అడ్వకేట్ శ్రీధర్‌నాయుడు



**కందుకూరు జనవరి 23, ప్రభాతవార్త**

కందుకూరు సబ్‌కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది వలేటి శ్రీధర్‌నాయుడును నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేసింది.ఇందుకు సహకరించిన స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు,మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామికి, సహచరఅడ్వకేట్స్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈయన విద్యాభ్యాసం హైస్కూలు స్థాయి వలేటివారిపాలెం లోనూ డిగ్రీ స్థాయి కందుకూరులోనూ నెల్లూరు వీఆర్‌సీలో లా డిగ్రీ పూర్తిచేశారు. గతంలో ఈయన కందుకూరు బార్‌అసోసియేషన్ ప్రసిడెంటుగానూ పనిచేసిఉన్నారు.

## రహదారి భద్రతా గీతం ఆవిష్కరించిన సబ్‌కలెక్టర్



**కందుకూరు జనవరి 23, ప్రభాతవార్త**

37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుకృవారం కందుకూరు సబ్‌కలెక్టర్ కార్యాలయం లో సబ్‌కలెక్టర్ డి హిమ వంశీ ఐఏఎస్ రహదారి భద్రత గీతంను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులు మృత్యువాతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నివారణోపాయం లో బాగంగా రవాణాశాఖాధికారిణి టి వి నాగలక్ష్మి రహదారి భద్రత గీతంను స్వయంగా రచించి సంగీతాన్ని స్వరపరిచి గీతాలాపన చేయడంప్రశంసనీయమన్నారు. ఆర్టీవో నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యం రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అయినా ప్రజలను పూర్తిస్థాయిలో అవగాహనపరచునిమిత్తం తనవంతు ప్రయత్నంగా రహదారి భద్రతపై స్వయంగా గీతాన్ని రచించి సంగీతాన్ని స్వరపరిచినట్లు తెలిపారు.తన ఈ చిన్న ప్రయత్నంలో భాగంగా ఈరహదారి భద్రత గీతాన్ని ఆవిష్కరించిన సబ్‌కలెక్టర్‌కు ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మున్సిపల్ కమిషనర్ కె అనూష, ఎంపీఓ జె అనిల్ కుమార్, కందుకూరు సి.ఐ షేక్ అన్వర్ బాషా తదతరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఓటు హక్కుపై బాలికలకు అవగాహన



**హనుమంతునిపాడు, జనవరి 23, ప్రభాతవార్త**

ఓటు హక్కుపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మండల తహసీల్దార్ షేక్ నాగుల్ మీరా పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఎస్వీ ఈఈపీ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ నాగుల్ మీరా పాల్గొని 18 సంవత్సరాలు రాగానే ఓటు హక్కు కొరకు నమోదు, ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను గురించి విద్యార్థినీలకు వివరించారు. అలాగే విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలకు జనవరి 25వ తేదీన జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవం రోజు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తహసీల్దార్ నాగుల్ మీరా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అంజమ్మ, పాఠశాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఆకుపాటి వెంకటేష్



**పామూరు, జనవరి 23, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఒంగోలు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎన్టీఆర్ ట్రస్టు వారి సహకారంతో శుక్రవారం అమరావతి గ్రౌండ్స్ నందు నిర్వహించిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ రక్తదానం చేయటం వలన గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని, రక్తం గడ్డ కట్టడం లాంటి సమస్యలు తగ్గుతాయని అన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

**- పొదిలిలో ఓటరు దినోత్సవ ర్యాలీ**



**పొదిలి, జనవరి 23, ప్రభాతవార్త**

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరుతూ పొదిలిలో ర్యాలీ నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద నుండి పెద్ద బస్టాండ్, చిన్న బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు కాదు ఓటు వేయడం అందరి బాధ్యత అంటూ నినాదాలు చేశారు. పొదిలి పెద్ద బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి ఓటు హక్కుపై ప్రజలకు అవగాహనను డిప్యూటీ తహసీల్దార్ షేక్ షాజీదా కలిగించారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారావు, బీఎల్ఓలు, వీఆర్వోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగంపల్లి, బురదపాలెంలో పశు ఆరోగ్య శిబిరాలు



**కొనకనమిట్ల, జనవరి23, ప్రభాతవార్త**

కొనకనమిట్ల మండలంలోని నాగంపల్లి, ఎదుబాటిపల్లి, బురదపాలెం గ్రామాలలో శుక్రవారం గొట్లగట్టు పశు వైద్యాధికారిణి వి.రాజ్యలక్ష్మీ, పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. డాక్టర్ రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ ఈ శిబిరంలో 3956 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాపించడం జరిగిందని, 9 గేదెలకు చూడి పరీక్షలు, 14 గేదెలకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు, 97 దూడలకు ఏలికపాముల మందు వేయడం, అనారోగ్యంతో ఉన్న వాటికి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గొర్రెలలో బొబ్బవ్యాధికి టీకాలు వేస్తమని, పశు భీమ పథకంను గేదెలలో లింగ నిర్ధారిత వీర్యం ద్వారా పెయ్య దూడల జననం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారికట్ల సింగిల్ విండో అధ్యక్షుడు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కసిబిసి ఎర్రయ్య, చేతరాజు శ్రీనివాసులు, పశు పోషకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ వరలక్ష్మీ, వెటర్నరీ అసిస్టెంట్ పూర్ణ చంద్రరరావు, పశు వైద్య సహాయకులు శివాజీ నాయక్, షేక్ మహబూబ్ భాష, షేక్ నాయబ్ రసూల్, తూమాటి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాటర్ కూలర్ బహుకరణ



**వెలిగండ్ల, జనవరి 23, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురష్కరించుకుని శుక్రవారం మండల టీడీపీ నాయకులు రావి శ్రీనివాసులు వారి తండ్రి రావి అంబయ్య జ్ఞాపకార్థం వాటర్ కూలర్లను కొత్త నరసింహపురం పాఠశాలకు టీడీపీ మండల అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు బొబ్బ రమణారెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకి అందజేశారు. ఈ సందర్భంగా రావి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. మా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా పది మందికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలని చెప్పారు. ఎమ్మెల్యే సూచనలు మేరకు మేము ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సానా జైపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు సానా వెంకట నారాయణరెడ్డి, నాగిరెడ్డిపల్లి పార్టీ అధ్యక్షులు సుంకరి హజరత్, డీలర్ కొట్టే శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ తమ్మినేని చిన్న గాలిరెడ్డి, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాల ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యం

**- ఏపీఎం సింహాద్రిరావు**



**లింగసముద్రం, జనవరి 23, ప్రభాతవార్త**

ఈ - నారి, సీఆర్పీ వ్యవస్థ ద్వారా గ్రామ స్థాయిలో పొదుపు మహిళల జీవనోపాధులను సుస్థిరం చేసి పేదరిక నిర్మూలన సాధించవచ్చని డీఆర్ డీఏ వెలుగు ఏపీఎం డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు అన్నారు. లింగసముద్రం మండల సమాఖ్య కార్యాలయంలో ఈనారి, సీఆర్పీల శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామ సంఘాలలో ప్రతి పది సంఘాలకు ఒక ఈ నారి సీఆర్పీలను నియమిస్తున్నామని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరక్టర్ ఒంగోలువారి ఆదేశాల మేరకు శుక్రవారం శిక్షణ ఇస్తున్నామని లింగసముద్రం మండలంలో 105 మంది ఈనారీలను ఎంపిక చేశామని, వారి ద్వారా గ్రామ స్థాయిలో పొదుపు సంఘాలను బలోపేతం చేసి ఆర్థిక సుస్థిరతను సాధించడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మాలతి, సీసీలు నారాయణమ్మ, మాధవరావు, అర్చన, సుందరం, డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిచర్లలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం



**లింగసముద్రం, జనవరి 23, ప్రభాతవార్త**

మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో పశు సంవర్ధకశాఖ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ వి.రమణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ నెల 19నుంచి 31వరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శిబిరంలో లేగ దూడలకు నులి పురుగుల మందు, పశువులకు జలగ నివారణ మందు, గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు, గొర్రెలు, మేకలకు మశూచి టీకాలు, పెరటి కోళ్లకు కొక్కెర వ్యాధి టీకాలు, పశువులలో గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్సలు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల ఆరోగ్యం మెరుగుపడాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత శిబిరాలు నిర్వహిస్తోందని తెలిపారు. పశువులకు జలగ నివారణ మందుల వినియోగం వల్ల పాల దిగుబడి పెరిగే అవకాశాలు ఉన్నాయని, లేగ దూడలలో ఏలిక పాముల నివారణ ద్వారా మరణాలను అరికట్టవచ్చని వివరించారు. గ్రామ స్థాయి పశు వైద్య సిబ్బంది ద్వారా ఇప్పటికే పశుపోషకులు, పాడి రైతులకు సమాచారం అందించామని తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకుని తమ పశువులకు అవసరమైన వైద్య సేవలు పొందాలని ఆయన కోరారు. వెటర్నరీ అసిస్టెంట్లు కిరణ్, రమేష్, పాండు రంగారావు, చౌడయ్య, వినోద్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య ఆశ్రమంలో మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**మార్టూరు. జనవరి 23, ప్రభాతవార్త**

మార్టూరు కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పిటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో రాష్ట్ర విద్యాశాఖ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా జి.వెంకటరావు మండల ప్రధాన కార్యదర్శి డి.రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు ఎన్.మల్లి మార్టూరు టౌన్ సెక్రటరీ పి.అరుణ్ కుమార్ లు వెంకయ్య ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివరాజేష్ పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ జన్మదినంలో భాగంగా అన్నదాన వేడుకలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, జనవరి 23, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్య, ఐటీ, మాన వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినంలో భాగంగా శుక్రవారం నాడు ఒంగోలు - కర్నూలు రోడ్డు నందు గల సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్టు నందు టీడీపీ నేత పోతినేని శ్రీనివాసరావు అలియాస్ పీఎస్ఆర్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన అన్నదాన వేడుకలను సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ ప్రారంభించారు. మొదట టీడీపీ నేత పీఎస్ఆర్ ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే విజయ్ కుమార్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌బాబుకు ఎమ్మెల్యే విజయ్ కుమార్, టీడీపీ నాయకులు పీఎస్ఆర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ మండవ మురళీకృష్ణ, మద్దిపాడు మండల టీడీపీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, టీడీపీ నేత పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత గ్రేడ్లు సాధనకు 10వ తరగతి విద్యార్థులకు ఎంపీడీవో సురేష్‌బాబు ప్రత్యేక అవగాహన



**సంతనూతలపాడు, జనవరి 23, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు సంతనూతలపాడులోని ఏపీ గురుకుల పాఠశాలను శుక్రవారం నాడు సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు సందర్శించి ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు ఉన్నతమైన మార్కులు సాధన కొరకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. విద్యాభివృద్ధిపై వారిని ఎంపీడీవో సురేష్‌బాబు చైతన్యపరిచారు. మార్చి 16వ తేదీ నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా ముఖ్యంగా రాత్రి వేళ పది గంటల వరకు విద్యార్థులకు స్టడీ అవర్స్ ను ఖచ్చితంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు ఎంపీడీవో సురేష్‌బాబు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డి.నాగేశ్వరరావు, సంతనూతలపాడు పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, పంచాయతీ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ వై.మణి, ఏపీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి హైస్కూల్ విద్యార్థుల వంద రోజుల యాక్షన్ ప్రణాళికను పరిశీలించిన తహసీల్దార్ నారాయణరెడ్డి



**సంతనూతలపాడు, జనవరి 23, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం ఎనికపాడు హైస్కూల్లో శుక్రవారం నాడు పదవ తరగతి విద్యార్థుల 100 రోజులు యాక్షన్ ప్రణాళికను తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి పరిశీలించారు. ముఖ్యంగా శుక్రవారం నాడు జరుగుతున్న సోషల్ స్లిప్ టెస్ట్‌ను తహసీల్దార్ నారాయణరెడ్డి ఈ సందర్భంగా క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల రైజింగ్ స్టార్, షైనింగ్ స్టార్ ఫోగ్రెస్‌ను ఆయన పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులకు మంచి గ్రేడులతో పాటు నూరుశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు నడుం బిగించాలని తహసీల్దార్ నారాయణరెడ్డి సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యను ఆయన పరిశీలించారు. పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆయన సమీక్షించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం బి.పుల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరుకున్న ఈ నారి సభ్యుల ప్రత్యేక శిక్షణ



**సంతనూతలపాడు, జనవరి 23, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని వెలుగు కార్యాలయంలో ఈ నారి సభ్యుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంశుక్రవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. సభ్యులకు దశల వారీగా ఈనెల 21వ తేదీ నుండి ప్రారంభమైన ప్రత్యేక శిక్షణ 23వ తేదీ వరకు గల మూడు రోజులు పాటు జరిగింది. మండల వెలుగు ఏపీఎం టి.బాబురావు ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 21, 22వ తేదీల్లో మండలంలో 140 మంది 23వ తేదీ 42 మంది ఈ నారి సభ్యులకు మన డబ్బులు, మన లెక్కలపై యాప్ ద్వారా ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ఆర్థిక ఆవాదేవీలు ఆన్‌లైన్‌లో నమోదు చేయించడం కాకుండా వారి గ్రూపు పుస్తకాలను రాసి, వారి అప్పులు వసూళ్లు, పొదుపులు నిల్వలు అప్పు నిల్వలు ఎంత ఉన్నాయి తదితర వాటిపై ఈ యాప్ ద్వారా సభ్యులకు వాయిస్ మెసేజ్ ద్వారా వినిపించి అవగాహన కల్పించాలని ఏపీఎం టి.బాబురావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలను ఈ నారి సభ్యులు సద్వినియోగపరుచుకోవాలని ఏపీఎం బాబురావు కోరారు. డ్వాక్రా గ్రూపు సభ్యులకు శిక్షణ తదుపరి ఈనారి సభ్యులు తమ తమ ఖాతా లావాదేవీలు యాప్‌లో నమోదుపై ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని స్త్రీ నిధి మేనేజర్ ఎస్.పద్మావతి ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర సెర్ప్ సీఈఓ ఆదేశాల మేరకు ఈ నారి సభ్యులకు ఈ శిక్షణా కార్యక్రమాలనుఏర్పాటుచేసినట్టు పద్మావతివెల్లడించారు.ఈకార్యక్రమంలో సీసీలు పి.రామాంజనేయులు, సిహెచ్ శ్రీనివాసరావు, ఎన్.చెంచులక్ష్మీ, వి.శ్రీనివాసులు, వీఓఏ లు తదితరులు పాల్గొన్నారు.

## వేములపాడు ప్రభుత్వ హాస్పిటల్ ను పరిశీలించిన మహిళా ప్రజా ప్రతినిధుల బృందం





**సంతనూతలపాడు, జనవరి 23 ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం ఎం.వేములపాడు ప్రభుత్వ హాస్పిటల్‌ను శుక్రవారం నాడు ఎంపీపీ బుడంగుంట విజయ, వైస్ ఎంపీపీ మండవ సులోచన, వేములపాడు సర్పంచ్ ఈ.విజయలక్ష్మీ తదితరులు పరిశీలించారు.ముఖ్యంగా వీరు రికార్డులను, హాస్పిటల్ రూములను, చికిత్స కేంద్రాలు, టాయిలెట్స్ తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ హాస్పిట్‌లో వీరు పరిశీలన కాలంలో శుక్రవారం నాడు 39 మంది ఓపీలుగా నమోదైంది. హాస్పిటల్లో అన్ని రకాల పరీక్షలు, వైద్య సేవలు, మందులు ఉన్నట్లు ఎంపీపీ బుడంగుంట విజయ ఈ సందర్భంగా పేర్కొన్నారు. హాస్పిటల్లో సమస్యలపై వైద్య బృందంను ఎంపీపీ విజయ అడిగి తెలుసుకున్నారు. అయితే వేములపాడు హాస్పిటల్‌లో ఒక్క డాక్టరు మాత్రమే ఉన్నారు. క్యాంపుకు వెళ్తే హాస్పిటల్‌లో డాక్టర్ సేవలు ఆగిపోతాయన్నారు. హాస్పిటల్ నందు మరొక డాక్టర్ నర్స్ ఉద్యోగులను నియమించాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని ఎంపీపీ విజయ వెల్లడించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సేవలు ఉన్నట్టు ఆమె పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ హాస్పిటల్లో వైద్య సేవలను సద్వినియోగపరుచుకోవాలని ఎంపీపీ బుడంగుంట విజయ, వైస్ ఎంపీపీ మండవ సులోచన, సర్పంచ్ ఈ.విజయలక్ష్మీలు ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వ హాస్పిటల్ పనితీరు పట్ల మహిళా ప్రతినిధుల బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. వేములపాడు హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ కమల, వైద్య సిబ్బంది ప్రజా ప్రతినిధుల బృందానికి హాస్పిటల్లో వైద్య సేవలు, ఇతరత్ర వాటిపై వారికి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ విజయ, వైస్ ఎంపీపీ సులోచన, సర్పంచ్ విజయలక్ష్మీలు హాస్పిటల్లో స్వయంగా పరీక్షలు చేయించుకున్నారు.

## ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలి

**- బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్**



**చీరాల, జనవరి 23, ప్రభాతవార్త**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు 2026 లో భాగంగా బాపట్ల పట్టణంలో నిర్వహించిన భారీ అవగాహన ర్యాలీలో లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. బాపట్ల మున్సిపల్ హైస్కూల్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మతో కలిసి విద్యార్థులు, యువతతో రహదారి నిబంధనలు పాటించేలాగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో గంగాధర్, జిల్లా ఆర్టీఓ పారణసామిరెడ్డి, డీఎంహెచ్ఓ విజయమ్మ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్డురాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, జనవరి 23, ప్రభాతవార్త**

సంతనూతలపాడులో శుక్రవారం నాడు ఘనంగా శ్రీ సీతాలాంబ దేవి(బొడ్డురాయి) ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మొదట గ్రామంలో నాలుగు దిక్కుల పొలిమేర లందు ఏర్పాటుచేసిన గవిటిరాళ్ళకుపూజలు నిర్వహించారు .తదుపరి శ్రీ సీతారాంబాదేవి (బొడ్డురాయి)కి అభిషేకాలు,ప్రత్యేక పూజలను స్థానిక పూజారులు నల్లగట్ల ఆజబాబు, సత్యవతిలు నిర్వహించారు. మహిళలు, భక్తులు, అధిక సంఖ్యలో ఈ బొడ్డు రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. బొడ్డురాయి భక్త బృందం ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దుంపా చెంచిరెడ్డి, బొడ్డు రాయి భక్త బృందం ప్రతినిధులు వేమా మల్లేశ్వరరావు, చెరుకూరి వెంకట సుబ్బయ్య, కుంచాల నాగాంజనేయులు, కే.అంకులు, నంద్యాల రామయ్య, తన్నీరు మోహన్‌రావు, డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాసరావు, పబ్బిశెట్టి ఆంజనేయులు, గ్రంధి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంకొండవారిపాలెం గ్రామ వైకాపా అధ్యక్షులుగా గువ్వ



**తాళ్లూరు, జనవరి 23, ప్రభాతవార్త**

మండలంలోని బెల్లంకొండ వారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా గువ్వల సత్యనారాయణ రెడ్డి నియమించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు శుక్రవారం గ్రామం లో సమావేశం నిర్వహించి గ్రామ నాయకులతో చర్చించి సత్యనారాయణ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షుడు గువ్వల వెంకట శ్రీనివాసులు రెడ్డి,ఉపాధ్యక్షుడు ఆలోకం హరిబాబు, సర్పంచ్ చిమాట సుబ్బారావు, జిల్లా రైతు విభాగం సెక్రటరీ సంగు కొండారెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు జగన్నాథం సురేష్,నాయకులు కాసా గోపాల్‌రెడ్డి,వై.సత్యనారాయణరెడ్డి,కూలూరి అంజిరెడ్డి,గువ్వల నారాయణరెడ్డి, తిప్పిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, ఆండ్రా కేశవులు, గంగుల రాజారెడ్డి,జి.ప్రశాంత్,పాల్గొన్నారు.

## స్మశానానికి శాశ్వత దారి చూపించండి

**- సాయి నగర్ వాసులు**



**వేటపాలెం, జనవరి 23, ప్రభాతవార్త**

వేటపాలెం మండలం, పుల్లరిపాలెం పంచాయతీ పరిధిలోని సాయినగర్ గిరిజన కాలనీకి సంబంధించిన స్మశానంకి శాశ్విత దారి చూపించాల్సిందిగా వేటపాలెం తహసీల్దార్‌కి యానాదులు యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. పందిళ్లపల్లి ఎస్సీ కాలనీలో నుండి శవాన్ని తీసుకువెళ్లే క్రమంలో కాలనీ వాసులు అడ్డుకుంటున్నారని సమస్యను పరిష్కరించాల్సిందిగా వారు కోరారు. సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని తహసీల్దార్ భరోసా ఇచ్చారు. అదే విధంగా భూమి లోపల పైపులైన్ వేయడం కోసం సాయి నగర్ గిరిజన కాలనీలో సీసీ రోడ్డుని గత 3 సంవత్సరాల కిందట అధికారులు, పగులగొట్టి పైపులైను వేయడం జరిగిందని, పైపు లైన్ వేసిన తరువాత రోడ్డుని మరమ్మత్తులు చేయకుండా వదిలేశారని, అత్యవసరం సమయంలో కాలనీలోకి అంబులెన్స్ రావడానికి రోడ్డు నిరూపయోగంగా ఉందని, సమస్యను పరిష్కరించాల్సిందిగా ఎంపీడీవో రాజేష్ కు వినతిపత్రం అందించారు. సమస్యను తక్షణమే పరిష్కారం చేస్తానని మండల అభివృద్ధి అధికారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యానాదుల యూత్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధాల నరేష్, గిరిజన కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## యువనేత, మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**చీరాల, జనవరి 23, ప్రభాతవార్త**

చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు, నాయకులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాను సారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి యువగళం పాదయాత్ర ద్వారా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి క్రియాశీలకంగా వ్యవహారించిన నాయకులు నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా చీరాల నియోజకవర్గ తెలుగు యువత తరుపున శుక్రారం చీరాల గవర్నమెంట్ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. అదే విధంగా దేశాయిపేట పంచాయతీ నీలకంఠపురం వద్ద అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్‌మించాల సాంబశివరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుగ్గిలం లలిత, పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమని, నియోజకవర్గ యువత అధ్యక్షులు దోగిపర్తి బాలకృష్ణ, చీరాల మండల తెలుగు యువత అధ్యక్షులు కట్టెంపూడి వంశి, వేటపాలెం మండల తెలుగు యువత అధ్యక్షుడు కొత్త నాగు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు 65 అర్జీలు



**చీరాల, జనవరి 23, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారంగా చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పిఫోర్ సిబ్బంది నాయకులు ప్రజల వద్ద నుండి వినతుల అర్జీలను స్వీకరించారు. మొత్తం 65 పైగా అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణాల కోసం ఇంటి స్థలాల కోసం 35, 25 పింఛన్లు, 5 పలు సమస్యలపై అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి నాగేంద్ర మణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి ఆశీస్సులు అందరికి ఉండాలి



**చీరాల, జనవరి 23, ప్రభాతవార్త**

విద్యార్థులందరికి సరస్వతి దేవి ఆశీస్సులు ఉంటే జీవితం ఉన్నతంగా మారుతోందని వేటపాలెం వనిత వైష్ణవి క్లబ్ అధ్యక్షురాలు మాలేపాటి లక్ష్మీ తులసి తెలిపారు. పట్టణంలోని శ్రీ గణపతి సచ్చిదానం స్వామీజీ ఆశ్రమంలో శుక్రవారం వసంతి పంచమి సందర్భంగా 150 మంది విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్ఞానాన్ని సంపాదించే విద్యార్థులందరూ ప్రతి రోజు సరస్వతి దేవిని పూజించాలని ఆమె కరుణా కటాక్షావేక్షణాలు ఉంటే జీవితం ఉజ్వలంగా మారుతుందని ఆకాంక్షించారు. శ్రీరామ్ లక్ష్మీ భజన మండలి ఆధ్వర్యంలో సౌందర్యలహరి పారాయణం జరిగింది. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరక్టర్ చుండూరి గాయత్రి, శ్రీరామలక్ష్మీ, క్లబ్ సభ్యులు, ఆశ్రమ సభ్యులు పాల్గొన్నారు.

## కందుకూరు వైద్యశాల అభివృద్ధికి సహకరించండి - ఎమ్మెల్యే

**- విరాళం అందించిన పలువురు దాతలు**



**కందుకూరు జనవరి 23, ప్రభాతవార్త**

కందుకూరు ఏరియా వైద్యశాల అభివృద్ధికి సహకరించాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక వైద్యశాల ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ఆసుపత్రి అభివృద్ధికి ఆర్థిక చేయూత నిచ్చిన పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, బొగ్గవరపు వెంకట నరసింహంలను ఎమ్మెల్యే సత్కరించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పలువురు దాతలు వైద్యశాల అభివృద్ధిలో భాగంగా సుమారు రూ.2.25లక్షల విలువైన ఈసీజీ మిషన్, బీపీ మిషన్లు, నెబ్యులైజర్లు, బెడ్లు, స్టాండ్లు తదితర వస్తువులు అందచేసినట్లు తెలిపారు.వీటిని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంటు ఇంద్రాణి ,ఆర్ యం.ఓ వెంకటరెడ్డి, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ రమాప్రియ, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, ముప్పవ్ల భూషయ్య, శిగా తిరుపాలు, మీనా కూమరీ తోపాటు పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# వాగ్దేవి నమోస్తుతే...

- సరస్వతి దేవి దర్శనం అమోఘం... భక్తులకు నయనానందకరం
- చక్కని రూపంలో దేదీప్యమానం.. అమ్మ దర్శనంతో పులకించిన భక్తులు
- విద్యార్థినీ విద్యార్థులకు సరస్వతీదేవి ఆశీర్వచనాలు
- అమ్మవారి ఆలయాలలో ఆధ్యాత్మిక వాతావరణం
- భక్తజన సందోహంతో అమ్మ దేవాలయాలు



**ఒంగోలు కల్చరల్ , జనవరి 23,ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా వ్యాప్తంగా సరస్వతీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాఘమాసం శుక్రవారం సరస్వతీ జయంతి సందర్భంగా ఒంగోలు కర్నూల్ రోడ్డు చంద్రయ్య నగర్ లో సరస్వతీ శిశు మందిరంలో ఉదయం విద్యార్థినీ విద్యార్థుల చేత సామూహికంగా సరస్వతీ పూజలు నిర్వహించారు. కర్నూల్ రోడ్డు ఉషోదయ నగర్ మణికంఠ నగర్ లో కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో చిన్నారుల చేత పలక బలపం పెన్నులు పుస్తకాలకు సరస్వతీ దేవి మూల మంత్రంతో పూజాక్రతువుల నిర్వహించారు. నెహ్రూ కాలనీలో దుర్గ మల్లేశ్వరి దేవస్థానంలో వేదపండితులుసరస్వతీదేవి హోమాన్ని నిర్వహించారు. కేశవస్వామి పేటలోని విజయదుర్గా అమ్మవారి దేవస్థానంలో, మంగమూరు రోడ్డు గాయత్రీ మందిరంలో,లాయర్‌పేట షిర్డి సాయిబాబా మందిరంలో ఉపాలయంగా ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి. గద్దలగుంట లోని బుర్ర బావి దగ్గర మహాకాళి మహా సరస్వతి మహాలక్ష్మి అమ్మవార్లకు, కొత్తపట్నం బస్టాండ్ నల్లూరి నర్సింగ్ హోమ్ దగ్గర మహాలక్ష్మి దేవస్థానంలో, సంతపేట సాయిబాబా మందిరంలో ఉపాళంగా ఉన్న నాగలక్ష్మి అమ్మవారికి, బాలాజీ రావు పేటలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో, గంటాపాలెంలోని పార్వతమ్మ దేవస్థానంలో అర్చకులు అమ్మవారి మూల విరాట్‌కు సరస్వతి దేవిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.1ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు సరస్వతీ దేవిరూపంలో ఉన్న అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి సరస్వతీ దేవి ఆశీస్సులు అందుకున్నారు.



## పశుపోషకులు పశువుల భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- పశువైద్యాధికారి కేవీ రాజశేఖర్



**కనిగిరి, జనవరి 23, ప్రభాతవార్త**

పశుపోషకులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పశువుల భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి కేవీ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా పశుపోషకులకు ఆర్థిక భద్రత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం కింద ఒక కుటుంబానికి గరిష్టంగా 2-10 పశువులు, గరిష్టంగా 3-12 సంవత్సరాల వయస్సు కలిగిన పశువులకు భీమా వర్తిస్తుందని తెలిపారు. పశువుల మరణం సంభవించినప్పుడు భీమా మొత్తం 85 శాతం ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన 15 శాతం మాత్రమే లబ్దిదారుడు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. పశువుల భీమా వివరాలు ఇలా ఉన్నాయని తెలిపారు. మేలు జాతి పశువులకు గరిష్ట భీమా మొత్తం రూ.30వేలు కాగా, మొత్తం ప్రీమియం రూ.1920, ఇందులో రైతు వాటా రూ.288 మాత్రమే. సాధారణ జాతి పశువుకు భీమా మొత్తం రూ.15వేలు కాగా మొత్తం ప్రీమియం రూ.960 ఇందులో రైతు వాటా రూ.144 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అదే విధంగా గొర్రెలు, మేకల భీమా పథకం కూడా అమలులో ఉందని చెప్పారు. 6 గొర్రెలు లేదా మేకల వరకు ఒక యూనిట్‌గా తీసుకుని భీమా చేయవచ్చని తెలిపారు. ఒక్క యూనిట్‌కు భీమా మొత్తం రూ.6వేలు కాగా, ప్రమాద స్థాయిని బట్టి ప్రీమియం నిర్ణయించబడుతుందని చెప్పారు. 3 శాతం ప్రీమియంతో ఒక సంవత్సర కాలానికి రైతు వాటా రూ.27 మాత్రమే కాగా, 4.5 శాతం ప్రీమియం తో రెండు సంవత్సరాల కాలపరిమితికి రైతు వాటా రూ.40, మూడు సంవత్సరాల కాలానికి రూ.56మాత్రమే చెలినంచాల్సి ఉంటుందని వివరించారు. పశువులకు అనుకోని మరణం సంభవించినప్పుడు భీమా మొత్తం లభించడం ద్వారా పశుపోషకులకు భారీ నష్టం తప్పుతుందని తెలిపారు. కావున అర్హులైన పశుపోషకులు తమ సమీప రైతు భరోసా కేంద్రం లేదా పశువైద్యాధికారులను సంప్రదించి ఈ భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి కేవి రాజశేఖర్ కోరారు.

# లోకేష్ జన్మదిన వేడుకల్లో రక్తదాన శిబిరం

- 51వ సారి రక్తదానం చేసిన షేక్ గయాజ్ భాషా - షీల్డ్ అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర





**కనిగిరి, జనవరి 23, ప్రభాతవార్త**

విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్‌లో బ్లడ్ డొనేషన్ క్యాంపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత, కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు షేక్ గయాజ్ భాషా 51వ సారి రక్తదానం చేసి ప్రత్యేక గురినంపు పొందారు. అత్యధిక సార్లు రక్తదానం చేసిన వారిలో ఒకరుగా నిలిచ అందరి అభిమానాన్ని సంపాదించారు. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గయాజ్ భాషాను అభినందించారు. 51 సార్లు రక్తదానం చేయడం అభినందనీయమని, యువతకు ఇది స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర, ఎన్టీఆర్ ట్రస్టు రక్తదాన విభాగం సిబ్బంది గయాజ్‌కు అందజేశారు. గయాజ్ భాషా మాట్లాడుతూ రక్తదానంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని అన్నారు. పురుషులు మూడు నెలలకు ఒక సారి, మహిళలు నాలుగు నెలలకు ఒక సారి రక్తదానం చేయవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో రక్తదానం పై చైతన్యం కలిగించేందుకు కృషి చేస్తానని చెప్పారు. రక్తదానం సమాజానికి అత్యవసరమని, అవసరమైన వారికి తాము ఎప్పుడైనా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, యువతీ, యువకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# లోకేష్ జన్మదిన వేడుకల్లో రక్తదాన శిబిరం

- 18 మంది యువత స్వచ్ఛంద రక్తదానం



**కనిగిరి, జనవరి 23, ప్రభాతవార్త**

మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురష్కరించుకుని కనిగిరి అమరావతి మైదానంలో శుక్రవారం బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్‌ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. కనిగిరి కొత్తూరు ఏడవ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొత్తం 18 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కనిగిరి టౌన్ తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి, పిల్లి కిరణ్, అచ్చాల రవి కుమార్, అచ్చాల రమేష్, బోగాల ప్రసాద్, పుట్లూరి కృష్ణ, అచ్చాల మహేంద్ర, సూరం వాసు, సంగటి మురళి, అచ్చాల రాము, గోపిరెడ్డి రామకృష్ణ, పిల్లి శ్రీను, తమ్మినేని వినోద్, రాయుడు, నాగేంద్ర తదితరులు రక్తదానం చేశారు. రక్తదాతలను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు. సమాజ సేవలో భాగంగా రక్తదానం చేయడం గొప్ప విషయం అని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్టు రక్తదానం విభాగం తరుపున రక్తదాతలకు అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఉండేలా శ్రీనివాస్ రెడ్డి, తమ్మినేని సురేంద్రరెడ్డి, షేక్ ఖాజా రెహ్మాన్‌తో పాటు నాయకులు,కార్యకర్తలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారస్తులకు పీఎం స్వానిధి క్రెడిట్ కార్డులు

- రూ.26.05 లక్షల రుణాల పంపిణీ





**కనిగిరి, జనవరి 23, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని చిరు వ్యాపారస్తులకు ఆర్థిక బలోపేతం కల్పించే లక్ష్యంతో పీఎం స్వనిధి రుణ మేళాను శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 6 మంది లబ్దిదారులకు క్రెడిట్ కార్డులు అందజేయగా పీఎం స్వనిధి పథకం ద్వారా 122 మందికి మొత్తం రూ.26 లక్షల 5 వేల రుణాలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంకు మేనేజర్ రవిబాబు, మున్సిపల్ ఏఈ మాధవరావు, మెప్మా సీఓలురమణమ్మ,దీప్తి,సీఎల్‌ఎఫ్‌ఓ బి.రాధమ్మ లు లబ్దిదారులకు మెగా చెక్కులు, క్రెడిట్ కార్డులను అందజేశారు. వీధి వ్యాపారస్తులు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ వెండర్ కమిటీ సభ్యుడు రఫీ, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరవై ఐదు రోజులు గడిచినా లభించని హరికృష్ణరెడ్డి ఆచూకీ

- డాగ్ స్క్వాడ్‌తోనూ ముమ్మరమైన గాలింపు ప్రత్యేక తనిఖీలు



**అద్దంకి , జనవరి 23, ప్రభాతవార్త**

అమెరికాలో అదృశ్యమైన ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండల కేంద్రానికి చెందిన కారసాని హరికృష్ణ రెడ్డి ఆచూకీ ఇరవై ఐదు రోజులు గడిచినా ఇప్పటికీ లభించలేదు.అయితే రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో గాలింపు చర్యలుమరింత ముమ్మరమవుతున్నాయి. హరికృష్ణరెడ్డి అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకుని ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న సమయంలో శెలవుల సందర్భంగా ఒంటరిగా అలాస్కాకు ప్రయాణం చేసిన విషయం తెలిసిందే. గత నెల డిసెంబర్ ఇరవై రెండవ తేదీన అలాస్కాకు బయలుదేరిన హరికృష్ణారెడ్డి, డిసెంబర్ ముప్పైవ తేదీ వరకు స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఫోన్‌లో సంప్రదింపులోనే ఉన్నాడు. ఆ తరువాత అతని నుండి ఎలాంటి సమాచారం లేకపోవడంతో అధికారులు గాలింపు చర్యలు ప్రారంభించారు.అమెరికాలోని అతని స్నేహితుల సమాచారం మేరకు హరికృష్ణ రెడ్డి అలాస్కాలోని డెనాలి ప్రాంతంలో ఉన్న ఆరోరా డెనాలి లాడ్జ్‌లో బస చేసినట్లు గుర్తించారు. డిసెంబర్ ముప్పై ఒకటవ తేదీన లాడ్జ్‌ను ఖాళీ చేసి బయటకు వెళ్లిన తరువాత అతని మొబైల్ సిగ్నల్ చివరిసారిగా నమోదైంది. ఆ రోజు నుంచి అతని కదలికలకు సంబంధించిన ఆధారాలు లభించలేదు.

**డాగ్ స్క్వాడ్‌తో గాలింపు :**

తాజా అప్డేట్‌గా శనివారం రోజు గాలింపు చర్యలను మరింత విస్తృతం చేశారు. డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించి, హరికృష్ణ రెడ్డి చివరిసారిగా గుర్తించిన ప్రాంతాలు, లాడ్జ్ పరిసరాలు, ప్రయాణ మార్గాల్లో ఆధారాలను పరిశీలించే ప్రయత్నాలు చేపట్టారు. మంచు గడ్డల మధ్య అయినా ఎలాంటి సూచనలు లభిస్తాయేమో అన్న ఆశతో అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు కొనసాగిస్తున్నారు.

**వాతావరణ ప్రతికూలతల మధ్య ప్రయత్నాలు :**

తీవ్రమైన శీతల వాతావరణం, రహదారులపై భారీగా పేరుకుపోయిన మంచు గాలింపు చర్యలకు అడ్డంకిగా మారుతున్నప్పటికీ, అదనపు బృందాలను రంగంలోకి దింపి శోధనను కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతికూల పరిస్థితులలో ముందుకు సాగే ప్రయత్నాలు, పరిమితమైనప్పటికీ, కదలగలిగే పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, గాలింపును ఆపకుండా కొనసాగిస్తున్నారు.

**ప్రభుత్వ స్థాయి పర్యవేక్షణ :**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విదేశాంగ శాఖ, అమెరికాలోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేస్తూ గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. హరికృష్ణ రెడ్డిని క్షేమంగా కనుగొనేందుకు అవసరమైన అన్ని సహాయ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిసింది. ఇరవై ఐదు రోజులుగా కొనసాగుతున్న ఈ అనిశ్చితి పరిస్థితి కుటుంబ సభ్యులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. సంతమాగులూరు మండల ప్రజలు, స్నేహితులు హరికృష్ణ రెడ్డి క్షేమంగా తిరిగి రావాలని ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.

# తిమ్మాయిపాలెం వద్ద రోడ్డు ప్రమాదం

- ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు







**అద్దంకి , జనవరి 23, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మాయిపాలెం బట్టీల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా,మరొకరికి తీవ్రగాయాలై ప్రాణాపాయ స్థితిలో వున్నారు.అందిన వివరాలు ప్రకారం ముండ్లమూరు మండలం, ఉల్లగల్లు ఎస్‌సి కాలనీకి చెందిన తప్పెట చిన్ని, తప్పెట రాజమ్మలు స్కూటర్‌పై అద్దంకి వస్తున్నారు. అదే సమయంలో అద్దంకి నుండి శ్రీచైతన్య స్కూల్‌లు చెందిన పిల్లల బస్సు శంకరాపురం వైపు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. స్కూటర్‌పై వెళుతున్న తప్పెట చిన్ని (37), మృతిచెందారు. తప్పెట రాజమ్మకు తీవ్ర గాయాలు కాగ, 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. చిన్ని,రాజమ్మలకు ముగ్గురు సంతానం.సమాచారం అందుకున్న పట్టణ సి.ఐ. సుబ్బరాజు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తక్షణ చర్యలను చేపట్టి, ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దర్శిలో కన్నుల పండువగా యువనేత లోకేష్ అన్న జన్మదిన వేడుకలు



**దర్శి, జనవరి 23, ప్రభాతవార్త**

యువనాయకులు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా దర్శి టీడీపీ కార్యాలయం నందు తెలుగు తమ్ముళ్లు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకేష్ ఒక బ్రాండ్ మన భవిష్యత్తు నాయకుడు. కమిట్మెంట్‌తో పని చేసే వ్యక్తి ఆయన వేడుకలు ఆడంబరాలకు దూరం రాష్ట్ర భవిష్యత్తు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నారు. అందుకే పుట్టిన రోజు నాడు కూడా దావోస్‌లో ఉన్నారు. పెట్టుబడులు ఆకర్షిస్తున్నారు. 100 పాదయాత్రలు చేసినా వైకాపాకు మళ్లీ అధికారం అసాధ్యం. లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు వెంకటాపురం హైస్కూల్ పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పారావు, యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, తాళ్లూరు ఎంపీపీ తానికొండ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వరరావు, కూరపాటి శ్రీను, పిడతల నెమిలయ్య, మేడగం వెంకటేశ్వరరెడ్డి, మోడీ ఆంజనేయులు, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నెపూడి స్టీవెన్, గుర్రం బాలకృష్ణ, ఉయ్యాలవాడ టీడీపీ నాయకులు బసం పిచ్చయ్య, సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దర్శి మినీ స్టేడియం పనులు పున: ప్రారంభం

- అభివృద్ధిలో మరో అడుగు - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, జనవరి 23, ప్రభాతవార్త**

దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్డులో మినీ స్టేడియం పనులను రూ.2.16 కోట్లు రూపాయలతో శుక్రవారం జిల్లా క్రీడా శాఖా అధికారి రాజేశ్వరితో కలిసి పున: ప్రారంభించిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ దర్శి నగర పాలక పంచాయతీని మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకొని సుందరమైన నగరంగా చేయాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తున్నామని ఆమె వివరించారు. క్రీడా శాఖా మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి సహకారంతో దర్శి రూపురేఖలు మార్చాలన్న సంకల్పంతో నా ప్రయాణం సాగుతుందన్నారు. దర్శి పట్టణానికి అన్ని హంగులు తీర్చిదిద్దే లక్ష్యంగా, ప్రజల అవసరాలు తీర్చే లక్ష్యంగా, మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా, ముందుగా వెళ్తున్నామన్నారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల కాలంలో దాదాపు 7 కోట్ల రూపాయలతో దర్శి మున్సిపాలిటీలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి సహకారంతో టీడీపీ కళ్యాణ మండపం నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఎగురవేద్దాం అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నెపూడి స్టీవెన్, వార్డు కౌన్సిలర్లు కనకం మల్లేశ్వరి శ్రీను, వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన చంద్రన్న మాట ఇచ్చాడంటే చేసి చూపిస్తాడు

- అందుకు నిదర్శనమే తూర్పు వీరాయపాలెంలో అభివృద్ధి శోభ - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, జనవరి 23, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని తూర్పు వీరాయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొని ఆ సందర్భంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి మన దర్శి తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శుక్రవారం సాయంత్రం దాదాపు రూ.3.00 కోట్లతో శంకుస్థాపన చేశారు. వారితో పాటు టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, పంచాయతీ రాజ్ శాఖ డీఈ మాధవరెడ్డి, ఏఈ వెంకటేశ్వరావు అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల అవసరాల కోసం పని చేస్తున్న కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన మాట నిలుపుకోవడం మన చంద్రన్న బాట అని అన్నారు. నెలలు గడవకముందే అభివృద్ధి పనులు తీస్తుందని తూర్పు వీరాయపాలెం పల్లెల్లో అభివృద్ధి శోభ కనిపిస్తుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు మండాది వెంకటేశ్వర్లు, కొండలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు వరాహ లక్ష్మీనరసింహుని దేవస్థానంలో రథసప్తమి వేడుకలు



**సింగరాయకొండ, జనవరి 23,ప్రభాతవార్త**

మండలం లో దక్షిణ సింహాచలంగా ప్రసిద్దిగాంచిన పాత సింగరాయకొండలోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. రథ సప్తమి సందర్భంగా ఉదయం 8 గంటలకు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని సూర్యప్రభ వాహనంపై గ్రామోత్సవంగా ఊరేగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి గ్రామోత్సవాన్ని విజయవంతం చేయాలనీ,అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆమె కోరారు.

## నిర్వాసిత కుటుంబాలకు అండగా లోకేష్ జన్మదిన వేడుకలు

- అద్దంకిలో నిత్యావసరాల పంపిణీ



**అద్దంకి , జనవరి 23, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అద్దంకి నియోజకవర్గంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణం లోని పార్టీశ్రేణులు,అభిమానులు భారీ ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. నియోజక వర్గ కార్యాలయంలో అంగరంగ వైభవంగా సంబరాలు:మొదట అద్దంకి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో వేడుకలు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని భారీ కేక్‌కట్ చేసి నారాలోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో మరియు యువతకు ఉపాధి కల్పించడంలో లోకేష్ చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.శింగరకొండ స్టేడియం వద్ద నిర్వాసితులకు నిత్యావసరాల పంపిణీ:పార్టీ కార్యాలయంలో వేడుకల అనంతరం, మంత్రి గొట్టిపాటి పిలుపు మేరకు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారు ఇందులో భాగంగా శింగరకొండ స్టేడియం వద్ద ఉన్న విళీశ కాలువ కట్ట అభివృద్ధి పనుల వల్ల ఇళ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. బియ్యం, వంట నూనె, పప్పు దినుసులు మరియు ఇతర నిత్యావసర సరుకులతో కూడిన కిట్‌లను పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు అందజేసి, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో తమను గుర్తించి ఆదుకున్నందుకు నిర్వాసిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి. ఈ వేడుకల్లో అద్దంకి నియోజకవర్గ టీడీపీ ముఖ్య నేతలు, తెలుగుయువత, తెలుగు మహిళా విభాగం ప్రతినిధులు మరియు కూటమి పార్టీల కార్యకర్తలు,పాల్గొన్నారు.

# చంద్రపాణి వర్ధంతి వేడుకలు



**అద్దంకి ,జనవరి 23, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో కొసరాజు త్రిశూలచంద్ర పాణి 4 వ వర్ధంతి సందర్భంగా, ఆయన కుమారుడు రాఘవయ్య చౌదరి సౌజన్యముతో, సింగరకొండ శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి అళహరి హరిప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, చప్పిడి వీరయ్య, మలాది శ్రీనివాసరావు, నరసింహరావు, పువ్వాడ రామకోటేశ్వరావు,లక్ష్మీరెడ్డి, ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అళహరి హరిప్రసాద్ మాట్లాడుతూ పెద్దల జ్ఞాపకార్థం పేద వృద్ధులకు అన్న దానం చేయటం చాలా మంచి కార్యక్రమం అని పేర్కొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 129వ జయంతి



**అద్దంకి, జనవరి 23, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో, నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి కొత్తపేటలోని బోస్‌విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. నేతాజీ విగ్రహానికి రోటరీ సభ్యులు పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించి దేశానికి స్వతంత్ర ఉద్యమానికి ఆయన చేసిన సేవలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి హరిప్రసాద్ మాట్లాడుతూ, నేతాజీ ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి ఎంతో పోరాటం చేసి స్వాతంత్ర్యం కోసం అసువులు బాసారని అటువంటి మహనీయుల త్యాగఫలాలను మనం గుర్తుంచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అళహరి హరిప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, డాక్టర్ దేవపాలన, సందిరెడ్డి శ్రీనివాసరావు,పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి,చప్పిడి వీరయ్య, షేక్ మహమ్మద్ రఫీ, పసుపులేటి ఆంజనేయులు, సింగర కొండ దేవస్థానం చైర్మన్ చుండూరి మురళీ సుధాకర రావు,రఘురామ శర్మ,లక్ష్మీరెడ్డి, సంకాబాబు,బోస్ విగ్రహ కమిటీ కార్యదర్శి గుంజి నాగేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు

# నేడు బల్లికురవ మండలంలో మంత్రి పర్యటన



**బల్లికురవ , జనవరి 23, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం మండలంలో పర్యటించనున్నారు. కూకట్లపల్లి పంచాయతీ పరిధిలోని సంగంలో నీటిశుద్ది జలకేంద్రం ఆర్.ఓ.ప్లాంట్ ఉదయం10.30గంటలకు మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం 10.45గంటలకు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత సైకిళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి నిర్వహిస్తారని ఆయన కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

## పార్టీ కార్యాలయంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**అద్దంకి , జనవరి 23, ప్రభాతవార్త**

రాష్ట్ర ఐటి, విద్య, మానవరుల శాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అద్దంకి పట్టణంలోని పార్టీ కార్యాలయంలోఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నారాలోకేష్ పుట్టినరోజున పురస్కరించుకొని కేక్‌కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ లోని అన్నీ విభాగాల నేతలు, మండల పార్టీలోని అన్నీ విభాగాల నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అదే విధంగా మణికేశ్వరంలో అర్ధరాత్రి బాణాసంచా వెలుగుల మధ్య లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు అద్దంకి వైసిపి విస్తృత స్థాయి సమావేశం



**అద్దంకి , జనవరి 23,ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం శనివారం ఉదయం 10.30గంటలకు స్థానిక పార్టీ కార్యాయలంలో జరుగుతుంది.ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చిస్తారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు డాక్టర్ మేరుగు నాగార్జున, ఉమ్మడి ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి ,బాపట్ల పార్లమెంట్ పరిశీలకులు, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు , అద్దంకి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు వైవి భద్రా రెడ్డి ,అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ పరిశీలకులు కె వి ప్రసాద్ పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పార్టీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## గంటల వ్యవధిలో రోడ్డు నిర్మాణం పవన్ కళ్యాణ్‌కే సాధ్యం

## - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**ముండ్లమూరు, జనవరి 23 ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలం రెడ్డినగర్ టు బసాపురం రోడ్డు నిర్మాణానికి డిప్యూటీ సీఎం కొణిదల పవన్‌కళ్యాణ్ కోటి 90లక్షలు మంజూరు చేసి దర్శి ప్రజలకు సంక్రాంతి కానుక అందజేశారని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఆ రోడ్డు పనులను శుక్రవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శంకుస్థాపన చేశారు. వారితో పాటు టీడీపీ యువ నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్, పచాయతీ రాజ్ శాఖ అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలుపుకోవడం వెంటనే అమలు చేయడం అది పవన్ కళ్యాణ్‌కే సాధ్యమన్నారు. పవన్ కళ్యాణ్ గ్రామీణ రోడ్ల మంత్రిగా ఉండడం, అటవీ శాఖ పర్యావరణ శాఖ మంత్రిగా ఉండడం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో ఒక మైలురాయిగా చెప్పవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులుకాట్రాజు నాగరాజు,మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మండల బీజేపీ అధ్యక్షులు మండలపు శేషయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు నీటి సంఘం అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

